# స్పందనకు కరువు

## -ఎండార్స్మెంట్ తీరే వేరు

## రెవెన్యూ శాఖలో తీవ్ర జాప్యం

సిద్దవటం,మే 29,ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజల సమస్యలపై స్పందించేందుకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది కానీ రెవిన్యూ ఉద్యోగుల బాధ్యత లోపితం వల్ల అర్జీదారులలో తీవ్ర ఈందోళనకు గురవుతున్నారు. 3లో

వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## అల్లర్లు సృష్టిస్తే బహిష్కరణ



# అన్నమయ్య జిల్లాలో పటిష్టంగా కౌంటింగ్ ఏర్పాట్లు

### కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధం


**జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్**



రాజంపేట అర్బన్,మే 29 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలలో భాగంగా జూన్ 4న జరిగే కౌంటింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్ కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ కు వివరించారు.బుధవారం న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్ నుంచి రాష్ట్రంలో జూన్ 4న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సన్నద్ధతపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులతో కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ కుమార్ వ్యాస్ సమీక్ష నిర్వహించి... భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ఖచ్చితమైన ఫలితాల ప్రకటనకతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లను, తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకుని ఇంకను తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ యం.అభిషిక్త్ కిషోర్, జిల్లా ఎస్పి బి కృష్ణారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల 4 వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేపట్టామని, కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఏడు సెగ్మెంట్లతో ఒక పార్లమెంట్ స్థానం ఉందన్నారు. ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు 4 లో

# మున్సిపాలిటీలో చక్రం తిప్పుతున్న శానిటరి ఇన్స్పెక్టర్



- సెలవులు మాఫీ చేసేందుకు మాముళ్లు
- విధులలోకి చేర్చుకోవాలన్నా మాముళ్లు ఇవ్వాల్సిందే
- జీతాలు పెరిగితే మాముళ్లు ఇవ్వాల్సిందే
- కార్మికులను భయాందోళనకు గురిచేస్తున్న మున్సిపాలిటీ ఎస్ఐ
- కమిషనర్ బంధువని కార్మికులపై ఒత్తిళ్లు

బద్వేలు, మే 29 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీలో శానిటరీ ఇన్స్పెక్టర్ తనదైన శైలిలో మాముళ్లు వసూలు చేస్తూ చక్రం తిప్పుతున్నాడు. మున్సిపాలిటీ అంతా నా ఆధీనంలో ఉందని ,నేను చెప్పిందే వేదమనికమిషనర్ మా బంధువని చెబుతూ... మున్సిపాలిటీలో చక్రం తిప్పుతున్నాడు. మున్సిపాలిటీ లో 100 మంది పారిశుద్ధ్యకార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో 7మంది రెగ్యులర్ ఉద్యోగులు కాగా, 68 మంది కాంట్రాక్ట్ బేసిక్ కింద, 20 మందిరోజువారి వేతనం కింద పనిచేస్తున్నారు. అయితే ఈ కార్మికులు అత్యవసరం ఉండి సెలవుపై వెళితే మళ్లి విధులలోకిచేర్చుకోవాలంటే శానిటరీ ఇన్స్పెక్టర్కు మాముళ్లు ఇవ్వాల్సిందే. మున్సిపాలిటీలో నాలుగు క్లస్టర్లుగా విభజించి ఒక క్లస్టర్కు20 నుంచి 25 మంది కార్మికులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ క్లస్టర్ల దగ్గర ఉండే రిజిష్టర్లో అప్పుడపుడుగోల్మాల్ జరుగుతుంది. కాంట్రాక్ట్ వేతనం కింద పనిచేసే కార్మికులు పదిరోజులు సెలవుపై వెళితే మళ్లి విధులలోకి చేర్చుకోవాలంటేఆ పది రోజుల సెలవుదినాలను పనిచేసినట్లుగా శానిటరీ ఇన్స్పెక్టర్ చక్రం తిప్పుతారు. పది రోజుల సెలవు దినాలలో ఐదు రోజల కింద వచ్చే వేతనాన్ని శానిటరీ ఇన్స్పెక్టర్కు ఇచ్చేలా ఒప్పందం చేసుకుంటాడు. అది ఒక రూట్.....రోజువారీ వేతనం కింద పనిచేసే కార్మికులు వారి సమస్యలపై సెలవు పెడితే వారిని విధులలోకి చేర్చుకునేందుకు ఖచ్చితంగామాముళ్లు ఇవ్వకపోతే కొత్తవారిని విధులలోకి తీసుకుంటానని వారిపై ఒత్తిడి తెస్తాడు. విధిలేని పరిస్థితులలో కార్మికులు ఎంతోకొంత శానిటరీ ఇన్స్పెక్టర్కు ముట్టజెప్పి మళ్లి పనులలోకి వస్తారు. మాముళ్లు ఇవ్వకపోతే వారిని బెదిరించడం, అవసరమైతేకొత్తవారిని విధులలోకి తీసుకోవడం అతనికి వెన్నతోపెట్టిన విద్య. ఇది మరో రూటు..........ఈ మధ్యకాలంలో వాహనాలకువెళ్లే డ్రైవర్లకు, మరికొంతమంది పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెరిగాయి. ఈ కారణంగా మీ వేతనాలుపెరిగాయి ఖచ్చితంగానాకు మాముళ్లు ఇవ్వాల్సిందే అని వారిపై ఒత్తిడి తెస్తాడు. విధిలేని పరిస్థితులలో తమ పై అధికారి కదా అని, ఇతని అలవాటుఇదేకదా కార్మికులు చెప్పుకోలేక మాముళ్లు ముట్టచెప్పడం జరుగుతుంది. ఇదొక రూటు.......ఇలాగే ఎవరైనాఅవసరం కోసం మున్సిపాలిటీకి వస్తే ఎలాంటి పని అయినా నేను చేస్తాను మున్సిపాలిటీ అంతా నా ఆధీనంలో ఉందని చెప్పడంవారి వద్ద మాముళ్లు తీసుకోవడం పని అయిన తర్వాత అప్పురూపంలో డబ్బులు వసూలు చేస్తాడు. మీ పని నేను చేశాను. నాకుకొద్దిగా డబ్బు అవసరం ఉందని వారిపై ఒత్తిడి తెచ్చి ఏదోవిధంగా డబ్బులు తెచ్చుకోవడం జరుగుతోంది. కేవలం అప్పు రూపంలోఅడిగినట్లు మాత్రమే కనపడుతుంది తప్ప అది మాములు అనే విషయం అతనికి కూడా తెలియకుండా వసూలు చేయడంలో శానిటరీ ఇన్స్పెక్టర్ చాలా తెలివైన అధికారి అని చెప్పవచ్చు. ఇలా పలు రకాలుగా కార్మికులపై ఒత్తిడికి గురిచేసి దందాలకుపాల్పడుతున్నారు. ఒక ప్రభుత్వ అధికారి ఇలాంటి మాముళ్లకు పాల్పడడమే కాకుండా చెత్త, చెదారంతో పాటు వ్యర్త పదార్థాలనుఎత్తే కార్మికుల కడుపు కొట్టడం ఎంతవరకు సమంజసమని కొంతమంది కార్మికులు చెప్పుకోలేక వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.బయటకుచెబితే ఎక్కడ విధులలోనుంచి తొలగిస్తారనే భయంతో విధులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే కమిషనర్ మా బందువని,మున్సిపాలిటీ అంతా చెప్పుకుంటూ మున్సిపాలిటీలో ఏ అవసరం వచ్చినా నా వద్దకు రండి అని ఆఫీసులోఅందరికీ చెప్పికమిషనర్నేను చెప్పింది చేస్తారని ప్రజలను నమ్మించి అదొక రూటులో దందాకు పాల్పడుతుంటారు. కమిషనర్ తనకు బంధువనికార్మికులకు కూడా చెప్పడంతో వారు కూడా భయాందోలనకు గురై శానిటరీ ఇన్స్పెక్టర్ చెప్పింది చేయడమే కాకుండా అతనుఅడిగింది చేయడం జరుగుతోంది. ఇది ఈ మాముళ్ల గత కమిషనర్ ఉన్నపుడే వసూలు చేసినప్పటికీ బయటకు పొక్కడంతోగతంలో ఉన్న కమిషనర్ మందలించడం జరిగింది. తర్వాత నూతన కమిషనర్ రావడంతో అతని బంధువని చెప్పుకుంటూ ఈదందాలకు పాల్పడుతున్నట్లు సమాచారం.



## జాతరో... జాతర...

### కన్నుల పండుగగా కోర్టులో గంగమ్మ తిరుణాల భక్తులతో పోటెత్తిన ఆలయం

మదనపల్లె, మే 29 ప్రభాతవార్త :

పట్టణంలోని బెంగుళూరు రోడ్డు సమీపంలో ఉన్న కోర్టులో గంగమ్మ జాతర మంగళవారం రాత్రి తిరుణాల కన్నుల పండగగా సాగింది. అర్ధరాత్రి జోళిపాళెం కుటుంబీకులు ఇంటి నుంచి తెచ్చిన పట్టుచీర, సారె, పసుపు, కుంకుమలతో అమ్మవారిని ప్రతిష్టించారు. ఇక్కడ నుండి జాతర ప్రారంభమైంది. తొలిపూజకు పట్టణంలోని ప్రముఖులు, స్థానికులు హాజరై అమ్మవారిని దర్శించుకొన్నారు. బుధవారం వేకువజామున నుండి అమ్మవారికి ఘనంగా పూజలు, అభిషేకాలు జరిగాయి. మహిళలు దీలు, బోణాలు మోసి మొక్కులు తీర్చుకొన్నారు. ఆలయం వద్ద జంతుబలి ఇచ్చారు. ప్రతి ఇంటా పచ్చటి తోరణాలు, రంగురంగుల ముగ్గులు, పలు రకాల వంటలతో కళకలలాడాయి. బెంగుళూరు రోడ్డు, కుమారపురం, గాంధీపురం, సొసైటికాలనీ, రాటకొండ వీధి, అమ్మినేనివీధి, కదిరిరోడ్డు, ఎన్టీఆర్సర్కిల్ ప్రాంతాల్లో విద్యుత్దీపాలు, అమ్మవారి ఫ్లెక్సీలు, చాందీనిబండ్లు ఏర్పాటు చేశారు. పలు గ్రామీణులు కూడా అధికసంఖ్యలో జాతరకు విచ్చేశారు. పట్టణంలోని చాందీని బండ్లు ప్రత్యేక ఆకర్షనీయంగా నిలిచాయి. భక్తులు భారీ సంఖ్యలో రావడంతో క్యూలైన్ ఏర్పాటు చేసి అమ్మవారిని దర్శింపచేశారు. బెంగుళూరు రోడ్డుకు ఇరువైపులా చిల్లర దుకాణాలను భారీగా ఏర్పాటుచేశారు. కొనుగోలు దారులతో రోడ్డు రద్దీగా మారింది. చిన్నపిల్లల ఆట వస్తువులు భారీగా అమ్మకాలు జరిగాయి. ఆలయ అర్చకులు, జాతర కమిటీ నిర్వహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహిళలు అమ్మవారికి పట్టుచీర, పసుపు, కుంకుమలను ఉంచి పూజలు నిర్వహించారు. ప్రతిష్టించిన అమ్మవారిని పట్టణంలో చాందీని బండ్లపై ఊరేగింపుచేశారు. మేళతాళాలు బళ్ళారిడ్రమ్స్, చెక్కభజనలు, కోలాటాలు, గ్రామీణ నృత్య ప్రదర్శనలతో ఊరేగింపు సాగింది. అమ్మవారిని ప్రతి ఇంటి ముందు భక్తి శ్రద్దలతో పూజించారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు. ఈ జాతరలో పట్టణ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం విశేషం.

## కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధం

**- జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్**



రాయచోటి, మే 29, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా జూన్ 4న జరిగే కౌంటింగ్కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.అభిషిక్త్ కిశోర్ కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్కు వివరించారు. బుధవారం న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్ నుంచి రాష్ట్రంలో జూన్ 4న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సన్నద్ధతపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్కుమార్ మీనా, పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులతో కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ కుమార్ వ్యాస్ సమీక్ష నిర్వహించి భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ఖచ్చితమైన ఫలితాల ప్రకటనతో త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే శాంతిభద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా ఇప్పటి వరకు చేసిన ఏర్పాట్లను, తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని ఇంకా తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్, జిల్లా ఎస్పీ బి.కృష్ణారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల 4న జరగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు

## హనుమాన్ జయంతి గోడపత్రాలు ఆవిష్కరణ



3లో

**ప్రజలందరూ చల్లంగా ఉండేలా కరుణించి కాపాడు తల్లి**

**ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి**



# కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నాం

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు
- న్యూఢిల్లీలోని నిర్వచన్ సదన్ నుంచి సార్వత్రిక ఎన్నికలు - 2024 కౌంటింగ్
- సన్నద్ధతపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సమీక్ష

4లో



# ఈనెల 30 నుంచి జిల్లాలో ఉచితంగా బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమం

- అన్ని సచివాలయాలలో ప్రతి గురువారం టీకా
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కొండయ్య
- 2025 నాటికి అన్నమయ్య జిల్లాను టీబీ రహిత జిల్లాగా చేసేందుకు మనమంతా కృషి చేద్దాం
- అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.శైలజ

రాయచోటి, మే 29, ప్రభాతవార్త:
ఈనెల 30 నుంచి జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు బీసీజీ ఉచిత టీకా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారులను, అంగన్‌వాడీ సిబ్బందిని, టీబీ ఛాంపియన్లను సమన్వయపరచుకొని ఈ టీకా యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ బీసీజీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2025 నాటికి టీబీ నివారణే లక్ష్యంగా పని చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గురువారం సచివాలయాల్లో టీకా పంపిణీ జరుగుతుందన్నారు. క్షయ వ్యాధి కోసం మందులు వాడే వారు, మధుమేహం, ధూమపానం సేవించే వారికి, 60 సంవత్సరాలు పైబడిన ఈబీసీజీ ఉచిత టీకా పంపిణీ చేస్తారని తెలిపారు. రాష్ట్ర స్థాయి అధికారి దేవసాగర్ మాట్లాడుతూ ఏపీలో ఈ బీసీజీ టీకా కార్యక్రమం ఎంపిక కాబడిన జిల్లాల్లో ప్రారంభించడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లా ఎంపికైనందునా టీకా పంపిణీ కార్యక్రమం గురువారం నుంచి బీసీజీ టీకా పంపిణీ చేయడానికి జిల్లా ఉన్నతాధికారులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల సహాయ సహకారాలతో అన్ని సచివాలయాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.శైలజ మాట్లాడుతూ బీసీజీ టీకా పంపిణీ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా ఎంపిక అయినందుకు మన జిల్లాలో ప్రతి గురువారం బీసీజీ టీకా పంపిణీ చేయడానికి జిల్లా ఉన్నతాధికారులు మరియు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వవైద్యాధికారుల సహాయ సహకారాలతో అన్ని సచివాలయాలలో ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రజలు అందరూ అపోహాలు వీడి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టీబీ రహిత సమాజం కోసం పాటుపడాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వారికి, గర్భవతులకు, పాలు ఇచ్చే తల్లులకు, హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్థులకు, క్యాన్సర్ పేషెంట్లకు, గత 3 నెలల్లో రక్తమార్పిడి చేసుకున్న వారికి ఈ టీకా ఇవ్వడం జరగదన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం




కేవి.పల్లె, మే 29 ప్రభాతవార్తః
వేసవి సెలవుల సందర్భంగా మే 27 నుంచి జూన్ 2వ తేదీ వరకు అన్నమయ్యజిల్లా పీలేరు మండలంలోని వడ్డిపాళెం,మేళ్లచెరువు, తలపుల, తూర్పుబెస్తపాలెం , పడమర బేస్తపాలెం గ్రామాల్లో త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి ఇందూజ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ సభ్యులు ఆద్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తి యోగం అధ్యయం నందు 16వ శ్లోకంలోక్షర పురుషుడు అని జీవాత్మ గురించి అక్షర పురుషుడు అని ఆత్మ గురించి 17వ శ్లోకంలో పురుషోత్తముడు అని పరమాత్మ గురించి చెప్పారు. అంటే జీవాత్మ, ఆత్మ పరమాత్మ గురించి చెప్పారు. జీవాత్మ ఆత్మ పరమాత్మ అనే మూడు ఆత్మలు ఆధ్మాత్మికంలో ముఖ్యమైనవని అర్థం, దీని ఆధారంగానే త్రైత సిద్ధాంత భగవద్గీతన గురువుగారు వ్రాశారు. .. ఒక సిద్ధాంతాన్ని ప్రతి పాదన చేసి శాస్త్ర బద్ధతతో కూడిన జ్ఞానంను అందించారు. ఈకార్యక్రమంలో త్రైత సిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూజ్ఞానవేదిక నెల్లూరు కమిటీ అధ్యక్షులు సురమౌళి, సోమశేఖర్, రామకష్ణ, సునీల్, పద్మజ, జ్ఞానేశ్వర్, సుమలత, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పగడాలపల్లె అమ్మవారి ఊరేగింపు

పెండ్లిమర్రి, మే 29, ప్రభాతవార్త:
మండలంలోని పగిడాలపల్లె సమీపంలో 2 రోజుల నుంచి అమ్మవారి తిరునాళ్ల వైభవంగా జరుగుతోందది. బుధవారం ముగింపు సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. అమ్మవారిని పగడాలపల్లె ఆలయం నుంచి వైభవంగా ఊరేగించారు. డప్పులు, బాణాసంచాల మధ్య అంగరంగ వైభంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ నిర్వహణలో యూసఫ్ పనితీరు బేష్ - అబూబకర్ సిద్దిక్



తంబళ్లపల్లె, మే 29, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె మండలంలో క్రీడాకారుల సౌకర్యార్థం నిర్వహించిన సమ్మర్ క్యాంప్ నిర్వహణలో కోచ్ యూసఫ్ పనితీరు బాగుందని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్దిక్ కొనియాడారు. బుధవారం సమ్మర్ క్యాంప్ ప్రాంగణంలో హెల్పింగ్ మైండ్స్ సహకారంతో క్రీడాకారులకు మినీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో పలు జట్లు పాల్గొనగా విన్నర్లకు మెమెంటోలు, మెడల్స్, వాలీబాల్ రన్నర్స్‌కు మెడల్స్ అబూబకర్ సిద్దిక్, సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులతో పాటు యువత మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండడానికి క్రీడలు ఎంతో అవసరమని దీంతో పాటు యువతలో సృజనాత్మక, నైపుణ్యంతో వెలికి తీయడానికి సమ్మర్ క్యాంప్‌లో నిర్వహించే క్రీడలు దోహదపడతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ సీనియర్ క్రీడాకారులు, హెల్పింగ్ మైండ్స్ తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి తుపాకుల శివ, సభ్యులు, శేషాద్రి, కిరణ్, సిరాజ్, పురుషోత్తంరెడ్డి, బషీర్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో అంతరాయం - ఉమామహేశ్వర్‌రెడ్డి



చిట్వేలి, మే 29, ప్రభాతవార్త:
తాగునీటి పైప్‌లైన్‌లో తలెత్తిన ఇబ్బంది వల్ల గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం 12 వరకు తాగునీటి సరఫరా అంతరాయం ఉంటుందని గ్రామ ఉప సర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ ఇబ్బందిని గుర్తించి చిట్వేలి గ్రామ ప్రజలు తమకు, పంచాయతీ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## హనుమాన్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి




చిట్వేలి, మే 29, ప్రభాతవార్త:
మండల పరిధిలోని రాజుకుంట పంచాయతీ అనుంపల్లి దగ్గర వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద జరిగే వేడుకలకు భక్తులంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ ధర్మకర్త మాదినేని రామచంద్రయ్య కోరారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు, హరేరామ భజనలు, ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. చెక్కభజన కార్యక్రమంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ధర్మకర్త రామచంద్రయ్య పేర్కొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ - కేసు నమోదు

కలికిరి, మే 29, ప్రభాతవార్త: కలికిరి మండలంలోని బాహుదా నది నుంచి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మండలంలోని గుంటివీరన్నపల్లి గ్రామం సమీపంలో ఉన్న బాహుదా నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో వాల్మీకిపురం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై షేక్షావల్లీ తన సిబ్బందితో దాడులు నిర్వహించి ట్రాక్టరును స్వాధీనం చేసుకొని కలికిరి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్సై ఫిర్యాదు మేరకు కలికిరి పీఎస్ హెడ్‌కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని డ్రైవరుపై కేసు నమోదు చేయడం జరిగింది.

## ఎంపీడీవో చొరవతో ఎట్టకేలకు వృద్ధురాలికి అందిన పింఛన్

కలికిరి, మే 29, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడకు చెందిన వృద్ధురాలు సి.గంగులమ్మకు బుధవారం కలికిరి ఎంపీడీవో రామకృష్ణ చొరవతో వృద్ధురాలు అకౌంట్‌కు పింఛన్ సొమ్ము జమ అయ్యింది. వృద్ధురాలికి పింఛను అందక ఇబ్బందులు పడుతోంది. ఈ విషయాన్ని వార్త మినీలో వృద్ధురాలికి పింఛను అందక అవస్థలు శీర్షికన ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఎంపీడీవో వృద్ధురాలి పింఛనుపై ఆరా తీసి వెంటనే పింఛను అందేలా చర్యలు తీసుకోవాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి గాయత్రి, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీదేవిని ఆయన ఆదేశించారు. దీంతో వెల్ఫేర్ అసిస్టెంట్ వృద్ధురాలికి చెందిన సమాచారం సేకరించి బరోడా బ్యాంక్‌కు వెళ్లి వృద్ధురాలి ఖాతాలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీంతో వృద్ధురాలి పింఛను సమస్య పరిష్కారమైంది. ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీలలో సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టి వృద్ధులు పించను విషయంలో ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. వృద్ధురాలికి పింఛను నగదు జమ కావడంతో ఎంపీడీవోకు కృతజ్ఞతలు తెలిపారు.

## పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి



సుండుపల్లె, మే 29, ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఆహారాన్ని అందించాలని మండల విద్యాశాఖాధికారి మరియు స్టేట్ కోఆర్డినేటర్ ఎం.రవీంద్రనాయక్ పేర్కొన్నారు. బుధవారం ఎంపీపీఎస్ టి.సుండుపల్లెలో భోజన నిర్వాహకులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం పక్కాగా అమలు చేయాలన్నారు. పాఠశాల యాజమాన్యంతో వంట ఏజెన్సీ సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యార్థులకు అందించే బోజనం, కూలు శుచి శుభ్రతతో పాటు నాణ్యంగా ఉండి పిల్లల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. వంట ఏజెన్సీ వారికి వంటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రీసోర్స్ పర్సన్ కళావతి, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

## విధ్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

దువ్వూరు, మే 29, ప్రభాతవార్త:
ప్రాథమిక, జిల్లా పరిషత్ హైస్కూల్‌లలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ద్వారా రుచికరమైన భోజనాన్ని అందించాలనిదువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వీరయ్య అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మండలంలోని పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పథకం నిర్వహించే వంట ఏజన్సీలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలకు తెచ్చే కూరగాయలు
నాణ్యం గలవిగా ఉండాలని వాటిని వండే సమయంలో నీటితో శుభ్రం చేయాలన్నారు. అలాగే ఇతర వస్తువులు కూడ నాణ్యతగా ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంపాఠశాలల్లో విద్యార్థులు హాజరుశాతం ఎక్కువగా ఉండేందుకు తోడ్పాడునిస్తుందని అన్నారు. అలాగే పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అనంతరంవంట ఏజన్సీలకు వివిధ రకాల వంటకాలు చేయడంలో పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, రమేష్, నాగరాజు,ఖదీర్ బాష, వంట ఎజన్సీ సభ్యులు పాల్గొన్నారు.



## వైకాపా విజయం సాధిస్తుంది



దువ్వూరు, మే 29, ప్రభాతవార్త:
2024 ఎన్నికల్లో వైకాపా తిరిగి విజయం సాధించి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని రాష్ట్ర వ్యవసాయ శాఖసలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మళ్లీ జగన్ సీఎం కావాలని కోరుతూ తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు.వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ కావాలని, అలాగే పేద ప్రజలకు, రైతులకు వైకాపా ప్రభుత్వం సేవ చేయాలని దేవున్ని కోరుకున్నట్లు తెలిపారు.
ఆయన వెంట వీరారెడ్డి, శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైవీయూ అధికారులు చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, మే 29, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యాజమాన్యం మొదటి సంవత్సరం విద్యార్థులను ఫీజులను చెల్లించలేదని ప్రాక్టికల్స్‌కు అనుమతించకుండా యాజమాన్యం వేధింపులకు గురి చేశారని వైవీయూ అధికారులు స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. గత 10 రజుల క్రితం వచ్చిన జగనన్న విద్యా దీవెన ఫీజులలో ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలోని మొదటి సంవత్సరం చెందిన పలువురు మాత్రమే ఫీజులు వచ్చాయని రాని వారికి మళ్లీ విడతలో వస్తుందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చెప్పినా వినకుండా విద్యార్థులు ఇంకా మూడు సంవత్సరాలు ఇక్కడే కోర్సు ఉందని తరువాత సెమిస్టర్‌లో చెల్లిస్తామన్నా వినకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాక్టికల్స్‌కు అనుమతించలేదని విద్యార్థులకు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని అయినా కళాశాల యాజమాన్యం అనుమతించలేదన్నారు.చర్యలుతీసుకోవాలనిలేనిపక్షంలోఉద్యమిస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ యాదవ్, పీడీఎస్‌యూ నగర నాయకుడు విగ్నేష్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కడప కార్పొరేషన్, మే 29, ప్రభాతవార్త:
పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు రంగనాయకులు అన్నారు. భూమి, నీరు, గాలి, చెట్టు, జీవ జంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత ఆవశ్యకత అని చెప్పారు. సోమవారం కడప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణం వల్ల వచ్చే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. పర్యావరణంలో జీవనానికి హాని కలిగించే భౌతిక, రసాయనిక,జీవ సంబంధమైన పదార్థాలు అవసరానికి మించిన పరిమాణంలో పోగయ్యాయని తెలిపారు. జల, వాయు, భూమి కాలుష్యం బారి నుంచి రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పవన్‌కుమార్, అసిస్టెంట్ లైబ్రేరియన్ నాదెండ్ల బాబ్జీ, లైబ్రేరియన్లు సుబ్రమణ్యం, సురేష్, జేమ్స్ సిబ్బంది సుబ్బమ్మ, కె.శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విత్తనపు వేరుసెనగ కాయలు సద్వినియోగం చేసుకోండి

కురబలకోట, మే 29 ప్రభాతవార్త :
విత్తనపు వేరుశెనగ కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కురబలకోట ఏఓ ఏ.రాధ అన్నారు. బుధవారం కురబలకోట మండలంలోని ఆర్‌బికేల్లో ప్రభుత్వం సరఫరా చేసిన విత్తనపు వేరుశెనగ కాయలను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి కే- 6 2వేల క్వింటాళ్ళు మంజూరు కాగా ముందుగా పేర్లు నమోదు చేసుకునే రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. రైతులు వేసవి దుక్కులను లోతుగా దున్నడం వల్ల క్రిమికీటకాలు నశిస్తాయని తెలిపారు. అలాగే జనుము, జీలుగ విత్తనాలు కూడా 50శాతం సబ్సిడీతో ఉన్నాయని అవసరమైన రైతులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ స్వాతి, ఖాన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కారుషెడ్లో అగ్నిప్రమాదం రూ.3 లక్షల ఆస్థినష్టం

మదనపల్లెక్రైం, మే 29 ప్రభాతవార్త :
మదనపల్లె పట్టణం నిమ్మనపల్లె రోడ్డులో వున్న ఓ కారుషెడ్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం తెల్లవారిఝామునా జరిగిన ఈ ప్రమాదంలో రూ.3లక్షల ఆస్థినష్టం వాటిలినట్లు షెడ్డు యజమాని తెలిపారు. బాధితుని కథన మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణంకు చెందిన జయదీప్ నిమ్మనపల్లె రోడ్డులో కార్ల మెకానిక్ షెడ్డును నిర్వహిస్తున్నాడు. రోజులాగే మంగళావారం రాత్రి షెడ్డుకు తాళం వేసి ఇంటికి వెళ్లిపోయారు. బుధవారం ఉదయం షెడ్డులో నుంచి పొగలు వస్తుండటం గమనించిన స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక అధికారి జి.శివప్ప ఆదేశాల మేరకు సిబ్బంది సంఘటనా స్థలంకు చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ మంటల్లో కార్లు, టైర్లు, రేడియేటర్లు, బ్యాటరీలు, రిపేరు చేసే పరికరాలు కాలిపోయాయి. దీంతో రూ.3లక్షల ఆస్థినష్టం జరిగినట్లు యజమాని తెలిపారు. యజమాని ఫిర్యాదే మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అగ్నిమాపక అధికారి శివప్ప తెలిపారు.



## ఫ్రీస్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు విజయవంతం




మదనపల్లెక్రైం, మే 29 ప్రభాతవార్త :
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి), ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు విజయవంతం అయినట్లు నిర్వహాకులు తెలిపారు. గత నెల రోజులుగా శ్రీ వికాస్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర్, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డిలు మాట్లాడుతూ నెల రోజుల శిక్షణా తరగతులకు 60 మంది విద్యార్థులు రావటం జరిగిందన్నారు. ఏబీవిపి అధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు విజయవంతం కావటం సంతోషంగా వుందన్నారు. అనంతరం ఉచితంగా శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో ఏబీవిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్లికార్జున, రాష్ట్ర పాఠశాలల కన్వీనర్ సాయిహితేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమరాజు, సాయిప్రకేస్, అభి, నరేష్, పద్దు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదతరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్



రామాపురం, మే 29, ప్రభాతవార్త: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను ఎస్సీ బీటీఎఫ్ రాయచోటి ఎస్సై ఎల్.ఆర్.పల్లి ఎస్‌సీబీ సిబ్బంది కలిసి ఇసుక ట్రాక్టర్లు అదుపులోకి తీసుకొని రామాపురం పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. మండలంలోని జాతీయ రహదారి ఆదర్శ పాఠశాల వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టరును, డ్రైవరు వెంకటేష్‌ను అదుపులోకి తీసుకొని డీటీఎఫ్ రాయచోటి ఎస్సై లక్కిరెడ్డిపల్లి ఎస్‌సీబీ అధికారులు కలిసి అదుపులోకి తీసుకుని రామాపురం పోలలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్సై లక్ష్మిప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## కలికిరిలో విస్తృతంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



కలికిరి, మే 29, ప్రభాతవార్త: మండలంలోని గడి, మర్రికుంటపల్లె పంచాయతీలలో బుధవారం శ్రీకాళహస్తి కమిటీ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం అదే విధంగా దొనకొండ కమిటీ, బి.కోట కమిటీ, పీలేరు కమిటీ, బంగారు పాలెం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గత 3 రోజులుగా త్రైతసిద్ధాంతభగవద్గీతలపైప్రచారం నిర్వహిస్తు న్నారు. ఈ సందర్భంగా త్రి మత ఏకైక గురువు తెలుగు బుక్కు ఆఫ్ రికార్డ్స్ గ్రహీత శ్రీ ఆచార్య ప్రబోదానంద యోగేశ్వర్లు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రజలకు పంపిణీ చేస్తూ దైవ చింతనపై ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం, సభ్యులు రమణయ్య, సాయి సుధ, జయమ్మ, పాపులమ్మ,రత్నమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు. మర్రికుంటపల్లెలోజరిగిన ప్రచార కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, గ్రామ పెద్దలు శంకరయ్య, సహదేవయ్య పలువురు పాల్గొన్నారు.

# "మామిడెంత మధురం"...

## – తగ్గిన దిగుబడులు – పెరిగిన ధరలు
## – మామిడి రైతులకు ప్రోత్సాహకం కరువు
## – కనుమరుగవుతున్న మల్‌గూభ రకం

పీలేరు, ప్రభాతవార్త :

పండ్లల్లో రారాజు మామిడిపండు...మామిడిపండు అమృతంతో సమానంగా ఉదహరిసాతరు. అరుచి ఆమోఘం..అద్భుతం, అనిర్వచనీయం. పసుపుపచ్చని రంగులో నిగనిగలాడే మామిడి ఫలాలనుచూస్తే ఆరేళ్ళ చిన్నారి నుంచి అరవైఏళ్ల ముదుసలి వరకు మామిడిపండును చూస్తే లొట్టలేస్తారనడంలో ఎటువంటి అతిశయోక్తిలేదు. మామిడిపండు రుచి చూడకపోయినా, మామిడిపచ్చడి తినకపోయినా ఆ జీవితం వృధా అనే నానుడి సైతం ప్రచారంలో ఉందంటే మామిడి ప్రాముఖ్యత ఏ పాటిదో ఇట్టే అర్థమౌతుంది. మామిడిపళ్ళ సీజన్‌లో మామిడి ఫలాలను ఆరగించని వారుండరంటే బహుశా అతిశయోక్తికాదేమో. ఇంతటి ప్రాధాన్యత కలిగిన మామిడి ఫలాలకు దేశంలోనే మన రాష్ట్రం ప్రసిద్ధి. అందనా అన్నమయ్యజిల్లాలోని తూర్పు ప్రాంతంలో అధికంగా లభించే బేనీషా, ఎర్రనీలం, మల్‌గూబ, చక్కెరగుత్తి వంటి మామిడి ఫలాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. దేశ, విదేశ ప్రముఖులు మనస్సును సైతం మన మామిడి దోచేసింది. ఇంతటి ఘన చరిత్ర కలిగిన మధురఫలాలు నేడు తమ సహజత్వాన్ని కోల్పోయి నాణ్యత లేమిగా, అధిక ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండాపోయాయి. వ్యాపారులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మధురఫలాలైన మామిడిని విషతుల్యంగా మారుస్తున్నారు. అత్యధికంగా రసాయన వినియోగాలతో పంట పండించడం సహజంగా మాగాల్సిన మామిడిపండ్లను విషతుల్యమైన కార్బైడ్ ద్వారా మాగిస్తూ వినియోగదారుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. ఇంకా పలు రకాలైన రెడ్డిపసంద్, దిల్‌పసంద్, బెంగుళూర తదితర రకాలు పూర్తిగా నాణ్యతలేమిగా దొరుకుతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. అంత జరుగుతున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తుండడం గమనార్హం. మరోవైపు ప్రతి ఏడాది మామిడిపండ్లు దిగుబడి కూడా తగ్గిపోవడంతో మంచి రకాలైన మామిడిపండ్లు సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందనంత ఎత్తులో ఉన్నాయని వినియోగదారులు వాపోతున్నారు. మే, జూన్ సీజన్‌లో ఒకప్పుడు కోట్లాదిరుపాయల వ్యాపారం జరిగేదని ప్రస్తుతం చాలా వరకు తగ్గిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం మామిడిరైతులకు ప్రోత్సాహాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుండడం వల్లే మామిడిపండ్లు పెంపకం విస్తీర్ణం తగ్గుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. వేలాది ఎరాల్లో సాగయ్యే మామిడి, ప్రస్తుతం వందల ఎకరాల్లో కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. మరోవైపు మామిడిపండించే రైతులకు ధర గిట్టుబాటు కాకపోగా, వ్యాపారులు మాయాజాలంతో మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా ఎంతో ప్రాధాన్యత కలిగిన మధురఫలాలను కనుమరుగు కాకుండా చూసి మామిడి రైతులను ప్రోత్సహించాలని పలువురు కోరుతున్నారు.

## వయోజనులు బీసీజీ టీకా పై అవగాహన కార్యక్రమం



పీలేరు, మే 29 ప్రభాతవార్త:

2025 సంవత్సరానికి క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన వయోజనులు బీసీజీ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీబీ యూనిట్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. బుధవారం తలపుల పీహెచ్‌సీ పరిధిలోని పీలేరు మోడల్‌కాలనీలో వయోజనులకు బీసీజీ టీకాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16 నుంచి బీసీజీ టీకా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తమ వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే చేసి వివరాలు సేకరించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు టీకా తీసుకోవడానికి సమ్మతించారని, వీరికి యాక్షన్ ప్లాన్ ప్రకారం మండలంలోని ప్రతి సచివాలయంలో గురువారం సెషన్‌లో టీకాను ఆరోగ్య సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈటీకాను 18 సంవత్సరాల లోపు వయస్సు వారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, గర్భిణీ స్త్రీలు, పాలు ఇచ్చే తల్లులు, క్యాన్సర్, హెచ్ఐవి బాధితులు తీసుకోరాదని తెలియజేశారు. ఈవిషయాన్ని ఆరోగ్య సిబ్బంది కూడా గుర్తించుకోవాలని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్లు మోహన్, ఎస్‌టీఎల్‌ఎస్ మునీశ్వరయ్య, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలందరూ చల్లంగా ఉండేలా కరుణించి కాపాడు తల్లి
## ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, మే 29, ప్రభాతవార్త:

ఈ ఏడాది మంచి వర్షాలు కురుపించి రైతులు, ప్రజలు అందరూ చల్లగా ఉండేలా కరుణించి కాపాడమా గంగమ్మ తల్లి అంటూ ఎమ్మెల్యే కడిగుట్ట శ్రీకాంత్ రెడ్డి గంగమ్మ తల్లికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం మండలంలోని కోనంపేట గ్రామం కొండా వాండ్ల పల్లె సమీపంలో వెలసిన గ్గమ్మ ఆలయం వద్ద స్థానిక నాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో కలిసి ఆయన మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో ఇప్పటికే రెండు పర్యాయాల వదునుపాటి వర్షాలు కురవడంతో ఖరీఫ్ సీజన్ కు రైతులు దుక్కులు దున్నుకోవడానికి అవకాశం కలిగిందని అన్నారు. ఏడాది కూడా మంచి వర్షాలు కురిసే అవకాశం మెండుగా ఉన్నదని గ్రామాలలో రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు ఆయా గ్రామ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చి పంపిణీ కార్యక్రమం కూడా జరుగుతోందని అన్నారు. మరి కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండోసారి ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమంని, వరుణ దేవుడు కూడా కరుణించడం మనకు శుభసూచికమన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాపత్తిన రెడ్డయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండా ప్రసాద్ రెడ్డి, కొండ నాగమణి రెడ్డి, అలీ భాష, సూర్యనారాయణ రెడ్డి, యూత్ నాయకులు కాలాడి వినయ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ సిద్దక నాగిరెడ్డి, ఎంపీటిసీలు లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, వైయస్సార్సీపి నాయకులు శివమల్ రెడ్డి, నాగమణి రెడ్డి పకీర రెడ్డి కాలాడి నాగిరెడ్డి, బండ్రెడ్డి శంకర్ రెడ్డి, తోపురెడ్డి గోపాల్ రెడ్డి, మల్ రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు నాగేంద్రబాబు, లక్ష్మీరెడ్డి, వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అల్లర్లు సృష్టిస్తే బహిష్కరణ



తొండూరు, మే 29, ప్రభాతవార్త :

ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా అల్లర్లు సృష్టిస్తే జిల్లా బహిష్కరణకు గురవుతారని పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ సూచించారు. తొండూరు పోలీసుస్టేషన్‌లో బుధవారం పలువురికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. విజయోత్సవాలు, సంబరాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, బాణసంచా కాల్చడం నిషేధించామని తెలిపారు. నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే కటిన చర్యలు ఉంటాయని తెలిపారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు చెప్పారు. రాజకీయాలపై బెట్టింగులు పెట్టేందుకు యువత దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మీనారాయణ, ఏఎస్సై శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కువైట్‌లో పీలేరు వాసి మృతి
## మతదేహం పీలేరుకు తరలింపు



పీలేరు, మే 29 ప్రభాతవార్త: పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలో వలంటీర్‌గా పనిచేస్తున్న షేక్‌షావలి బ్రతుకుదెరువు కోసం కువైట్‌కు వెళ్లి డ్రైవరుగా పనిచేస్తుండేవాడు, అనారోగ్యంతో కువైట్ ఆసుపత్రిలో కొద్దిరోజులగా చికిత్స పొందుతూ మతిచెందిన షేక్‌షావలి మతదేహాన్ని పీలేరు పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీకి బుధవారం తరలించారు. కేవి.పల్లె మండలం మిరియాలవారిపల్లెకు చెందిన సాబిరా, హైదర్‌వల్లి కుమారుడు షేక్‌షావలి, మతునికి భార్య అమ్మాజీ, కుమారుడు ముష్ఖాన్ కూతురు రిహాన్ అన్నారు. స్థానిక రాజీవ్‌నగర్ కాలనీలో కాపురం ఉంటున్నారు. మతదేహాన్ని సమీప బంధువుల రాజీవ్‌నగర్ కాలనీకి తరలించారు. అనంతరం అక్కడ సమీప బంధువులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## మూడు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం కేసు నమోదు
## ఫోటో:ఇసుకను అక్రమంగా తరలిస్తున్న
## ఇసుక ట్రాక్టర్ను స్వాధీనం చేసుకున్న అధికారులు

లక్కిరెడ్డిపల్లె, మే 29, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ పరిదిలోని గాలివీడు మండలం, రామాపురం మండలంలో వేరువేరు ప్రాంతాలలో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా బుదవారం దాడులు నిర్వహించి మూడు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్ తిలిపారు. గాలివీడు మండలం తలముడిపి ఏరు నుంచి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తుండగా జిల్లా ఎక్సైజ్ అధికారులు ఆదేశాల మేరకు ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా గాలివీడు మండలంలో గరుగుపల్లె క్రాస్ వద్ద ఒక ట్రాక్టరును ఏఎస్ఎమ్ఎస్. ఆవులవాండ్లపల్లె క్రాస్ వద్ద మరొక ట్రాక్టర్లను 3.50 టన్నుల ఇసుకపు స్వాధీనం చేసుకొని ఇసుకను తరలిస్తున్న ఇద్దరి వ్యక్తులపై గాలివీడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రామాపురం మండలం ఏపి మోడల్ స్కూల్ సమీపంలో ఇక ఇసక ట్రాక్టర్ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. ఇసుకను అక్రమంగా తరిలిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ ఎస్ఐ కామాశ్వేరనాయుడు. ఎక్సైజ్ ఎస్ఐ జబీఉల్లా ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి గోడపత్రాలు ఆవిష్కరణ



పులివెందుల, మే 29, ప్రభాతవార్త : జూన్ 1న హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా గోడపత్రాలను కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆవిష్కరించారు. పాత మార్కెట్‌లోని పడమటి ఆంజనేయస్వామి దేవాలయ కమిటి సభ్యులు బుధవారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని కలిసి హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు అన్నదానం, సాయంత్రం ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు దాసరి చంద్రమౌళి, కౌన్సిలరు భార్గవి, ఆలయ కమిటి సభ్యులు చలమారెడ్డి, కొంగనపల్లె మురళీకుమార్, దశరథ రామిరెడ్డి, అంకాలమ్మ దేవస్థాన ఛైర్మన్ బ్యాటరీ ప్రసాద్, సోఫాల వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఋతుస్రావం, పరిశుభ్రత కార్యక్రమం

వేంపల్లె, మే 29, ప్రభాతవార్త :

వేంపల్లె మండలంలోని ఇ.తువ్వపల్లె అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఋతుస్రావం సమయంలో తీసుకోవాల్సిన పరిశుభ్రత చర్యల గురించి ఐసీడీఎస్ సూపర్‌వైజరు నాగరత్న వివరించారు. అలాగే కిశోరబాలికలు, తల్లులకు అవగాహన కల్పించారు. ఆడపిల్లల ప్రాముఖ్యత, లింగహింస, లింగనిష్పత్తి, తదితర వాటి గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయకుమారి, రామలత, వెంకటలక్ష్మి, నాగలక్షుమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

## స్పందనకు కరువు-ఎండార్స్మెంట్ తీరే వేరు
## రెవెన్యూ శాఖలో తీవ్ర జాప్యం

సిద్దవటం, మే 29, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజల సమస్యలపై స్పందించేందుకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది కానీ రెవిన్యూ ఉద్యోగుల బాధ్యత లోపితం వల్ల అర్జీదారులలో తీవ్ర ఈందోళనకు గురవుతున్నారు. అర్జీదారులను సంప్రదించకుండానే అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు స్పందన అర్జీలను మూసి వేయడంపై సర్వత్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు స్పందన అర్జీదారులకు ఎండార్స్‌మెంట్ ఇవ్వకుండా ఉండడంపై రెవిన్యూ అధికారులకు అభ్యంతరం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు కొందరూ రెవిన్యూ అధికారులు ముడుపులు ఇస్తే గాని పనులు జరిగేటట్లు లేవని తదితరులు బహిరంగానే చెబుతున్నారు. స్పందన అర్జీలను పరిష్కరించేటప్పుడు లబ్దిదారులకు తెలియపరచకుండా సమస్యను పరిష్కరించకుండా స్పందన అర్జీలను పరిష్కరించినట్లు సంతకం తీసుకోకుండానే స్పందన అర్జీల సమస్యను పరిష్కరించినట్లు ఉన్నాతిధికారులకు తప్పుడు నివేదికలు పంపడంపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి స్పందన అర్జీదారుల నుండి సంతకాలు తీసుకుని ఎండార్స్‌మెంట్ కాపీలను ఇప్పించి త్వరితగతిన స్పందన అర్జీలను చట్టపరంగా పరిష్కరించాలని పలువురు కోరుకుంటున్నారు.

## సువిశాల ప్రాంగణంలో పాఠశాల ఏర్పాటు అభినందనీయం

పులివెందుల రూరల్, మే 29, ప్రభాతవార్త : సువిశాల ప్రాంగణంలో పాఠశాల ఏర్పాటు అభినందనీయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని బ్రాహ్మణపల్లె రోడ్డులో నూతనంగా నిర్మించిన యూరోకిడ్స్ ప్రీ స్కూల్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. స్కూల్ ప్రాంగణంలో ఎంపీ మొక్కలు నాటి నీరు పోశారు. పాఠశాలలోని వసతులు, తదితర అంశాలపై మేనేజింగ్ డైరెక్టరు కుప్పాల శరణ్యను అడిగి ఎంపీ తెలుసుకున్నారు. పాఠశాలను ఉన్నతస్థాయికి తీసుకువెళ్లాలని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు రామాంజనమ్మ, లక్ష్మిభార్గవి, లక్ష్మిప్రసన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమాంబి, జేసీఎస్ ఇన్‌ఛార్జి పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, సోఫాల వీరా, ఐటీఐ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠ్య పుస్తకాలను పరిశీలించిన డిఇఓ, శివ ప్రకాష్ రెడ్డి

రైల్వే కోడూరు మే 29 ప్రభాతవార్త..



రైల్వే కోడూరు మండలంలోని ఎంఈఓ కార్యాలయం నందు ఎంఈఓ ఎం సుందర్ బాబు ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల స్టాక్ పాయింట్లను అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్ రెడ్డి పరిశీలించినట్లు ఎంఈఓ సుందర బాబు తెలిపారు. రానున్న విద్యాసంవత్సరానికి విద్యార్థులకు ఎటువంటి జాప్యం లేకుండా వేగవంతంగా పుస్తకాలను ఆయా పాఠశాలలకు అందజేయాలని డీఈవో ఆదేశించినట్లు సుందర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎస్ లు అరుణ సుబ్రహ్మణ్యం డిఇఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 31న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి:
## ముత్యాల పెంచలయ్య,

రైల్వే కోడూరు మే 29 ప్రభాతవార్త...

ఈనెల 31న శ్రీ సాయి డిగ్రీ కళాశాల లో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆసెంచర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాల్లో పలు బహుళ జాతీయ కంపెనీలు ఉద్యోగ మేళాలో అభ్యర్థులను ఇంటర్వ్యూ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు ఈ అవకాశాన్నిఈ సద్వినియోగం చేసుకోవాలని పెంచలయ్య తెలియజేశారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల నిరుద్యోగులు విద్యావంతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## అధికారులు ప్రజాజమజ్యలపై దృష్టిపెట్టండ..ఎంపిపి

పెద్దమండ్యం మే 29 ప్రభాతవార్త

అధికారులు ఎన్నికలవేళ కోడ్ఉన్నందున పనులుకు తాత్కాలికకంగానిలిపివేయడం జరిగిందని ఎంపిపిపూర్ణచంద్రికా రమేష్అన్నారు. ఈసందర్భంగాబుధవారం స్థానికమండలసర్వసభ్యసమావేశంలో అమె మాట్లాడుతూవేసవికాలం పూర్తికావస్తున్నవేళ ఎక్కడాగ్రామాల్లో మంచినీటిససమస్యలు తలెత్తలేదన్నారు. ఆరురోజుల్లో కౌంటింగ్ జరుగుతున్నవేళఅల్లా, భగవంతుని దయవల్లమళ్ళీజగనే సిఎంఅవ్వాలనికోరారు. అందరుఅదికారులు గతంలోకంటే మరింత మెరుగ్గా గ్రామాల్లో ప్రజాసమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం అన్నిశాఖల అధికారులుతమతమపనులపై వివరాలను సమావేశంలో ప్రజాప్రతినిధులముందుతెలిపారు. పిహెచ్‌సి సెంటర్‌నందు ఆల్ట్రాస్కానింగ్ సిస్టం అందుబాటులోకివచ్చిందన్నారు. విద్యుత్‌సరఫరాల్లో రైతులకు అంతరాయం లేకుండా చేశాంఅన్నారు. ఐసిడిఎస్‌లో గ్రామాల్లో బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారంఅందిస్తున్నాఅని తెలిపారు. పాఠశాలలో వచ్చేనెల్లో ప్రారంభంకానుండగావిద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయరైతులకు రాయితీపై వేరుశనగ విత్తనాలు పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. వాటర్‌షెడ్‌పనులకు బిల్లులురావని ఇప్పుడే ఏపనుచేయడం నిలపివేశామని అన్నారు. అధికారుల కొంతమంది హాజరుకాకపోవడంనిరాశకు గురిచేస్తుందని మళ్ళీవచ్చేసమావేశానికి అందరుఅధికారులు ,ప్రజాప్రతినిధులు హాజరుకావాలనిఎంపిపికోరారు. ఈకార్యక్రమంలోఎంపిడివో వెంకటరమణయ్య, ఈవోఆరీ శ్రీధర్, మండలస్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపిటీసీలు, విఆర్వోలు, కార్యదర్శులు హాజరయ్యారు.

# మదనపల్లె చేనేతకు బ్రాండ్ కల్పించాలి..

## వేలాది కుటుంబాల జీవనాధారం ఇక్కడేమరో సిరిసిల్లగా వెలగాలంటున్న నేతన్నలు

మదనపల్లె, మే 29 ప్రభాతవార్త :

పట్టుచీరలంటే మహిళలకు మక్కువే...రాష్ట్రంలో మదనపల్లె పట్టుచీరలంటే గుర్తుకు వస్తాయో గాని వాటి బ్రాండ్‌కు గుర్తింపు రాలేదు. ధర్మవరం, పొద్దుటూరు, వెంకటగిరి పట్టుచీరల కంటే మదనపల్లె చీరలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. కానీ పట్టుచీరలు పేరు వినగానే వెంకటగిరి, ధర్మవరం, కంచి వంటి పట్టణాల పేర్లు వినపడుతాయి. మదనపల్లె నీరుగట్టువారిపల్లెకు చెందిన పట్టుచీరలకు బ్రాండ్ లేకపోవడంతో బయట ప్రాంతాల్లో ప్రాధాన్యత తక్కువ అవుతుంది. రాష్ట్రంలోనే అత్యధిక మంది చేనేత వ్యాపారులు, కార్మికులు, చేనేత మగ్గాలు మదనపల్లెలోనే ఉన్నాయి. 60వేల మగ్గాలు, 85వేల మంది కార్మికులు, 7వేలమందికి పైగా వ్యాపారులు ఇక్కడ నివాసం ఉంటున్నారు. ఒక్కప్పుడు చేనేత మగ్గానికి ఎంతో ప్రాధాన్యత ఉండేది. వీటి ద్వారా తయారైన చీరలే బయట ప్రాంతాలకు ఎగుమతి చేసి అమ్మకాలు జరిపే వారు. ఎప్పుడైతే హ్యాండ్‌లూమ్, అధునాతనమైన యంత్రాలతో తయారు చేసిన పట్టుచీరలు మార్కెట్‌లోకి రావడంతో చేనేత మగ్గం రానురాను కుంటుపడింది. ఒక్కరోజుకు యంత్రాల ద్వారా పలు చీరలను తయారు చేసే సామర్థ్యం ఉంది. అదే చేనేత మగ్గంతో ఒక్కరోజుకు ఒక్క చీరకూడా తయారు చేయలేని పరిస్థితి ఉంది. అయినప్పటికి కార్మికులను ఎక్కువ మంది ఉంచి నీరుగట్టువారిపల్లెలో మగ్గాల ద్వారా రాత్రింబవళ్ళు చీరలను తయారు చేయడం జరుగుతుంది. మదనపల్లెలోని నీరుగట్టువారిపల్లెలో వేలాది మంది కార్మికులు జీవనాదారం చేసుకొని జీవిస్తున్నారు. నాణ్యమైన ఒక్క చీరను తయారు చేయాలంటే మగ్గం నేసే వ్యక్తికి రూ.10నుంచి 30వేల వరకు ఖర్చు అవుతుంది. తయారైన చీరను లాభాలకు అమ్మాలి కాని నష్టాలకు అమ్మే పరిస్థితి ఏర్పడుతోంది. కారణం ముడిసరుకు ధరలు పెరగడం, ఎప్పటికప్పుడు తయారైన చీరలు అమ్మకాలు జరగకపోవడం వల్ల నష్టాలకు అమ్ముకోవాల్సి వస్తుంది. నేతన్నచే తయారైన చీరలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తే వీరు లాభాలు పొందే అవకాశం ఉంటుంది. ఇక్కడి చేనేత కార్మికులు పోటీతత్వంకు దీటుగా రకరకాల డిజైన్లతో చీరలను తయారు చేయాల్సి ఉంది. ఒకే రకం కాకుండా పలు రకాలతో తయారు చేస్తే వినియోగదారులు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఇప్పుడున్న మార్కెట్‌లో చీరలు రంగురంగుల డిజైన్లతో ఆకట్టుకునేలా కార్మికులు మార్చుకోవాల్సి ఉంది. లేకపోతే ఇలాగే మరిన్ని నష్టాలు పొందాల్సి ఉంటుంది. ఇప్పటికే పలువురు అప్పులు పాలై మగ్గాలను నిలిపివేసి వేరే వ్యాపారులపై ఆధారపడుతున్నారు. గత పదేళ్లుగా చేనేత మగ్గం సంక్షభంలోకి వెళ్ళడంతో అప్పులు పాలై పలువురు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది.

### మా చీరలకు బ్రాండ్ కల్పించాలి :- సువర్ణ సిల్క్‌హౌస్ వ్యాపారి మధు

నీరుగట్టువారిపల్లెలో తయారయ్యే చీరలకు ప్రత్యేకమైన బ్రాండ్, ధర ఉండాలి. బయట ప్రాంతాల్లో మా చీరలను మదనపల్లె చీరలుగా కొనుగోలు చేసేలా ప్రభుత్వం బ్రాండ్ తేవాల్సి ఉంది. అప్పుడే ఇక్కడ తయారయ్యే చీరలు బాగా అమ్మకాలు జరుగుతాయి. బయట ప్రాంతాల్లో తయారయ్యే చీరలు నాణ్యతగా ఉండవు. మా వద్ద నాణ్యతతో పాటు ఆకర్షిణీయంగా ఉంటాయని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. మదనపల్లె పట్టుచీరలకు పవర్‌లూమ్ దెబ్బ వెంటాడుతోంది. పెద్ద పెద్ద పట్టణాల్లో పవర్‌లూమ్ పరిశ్రమలు ఎక్కువుగా ఉన్నాయి. వీటి ద్వారా రోజుకు వందల సంఖ్యలో చీరలను తయారు చేస్తారు. అదే మగ్గంతో అయితే చాలా తక్కువుగా తయారు చేసే అవకాశం ఉంది. కావున మాకు బ్రాండ్‌తో పాటు ధర కల్పించాలని వ్యాపారులు చెబుతున్నారు. ఏది ఏమైనా మదనపల్లె పట్టుచీరలకు బ్రాండ్ కల్పించి, మరో సిరిసిల్లాలా వెలగాలని ఆశిద్దాం..



